www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 7 అక్టోబర్ 2025
5
చిత్తూరు

సిఎం పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న కలెక్టర్, ఎస్పీ

చిత్తూరు పోలీసు అతిథిగృహంలో మీడియాతో ఎస్పీ తుషార్‌డూడి

'అంబేద్కర్' ఘటన ఉద్దేశపూర్వకం కాదు

పోలీసుల అదుపులో సర్పంచ్ గోవిందయ్య

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: వెదురుకుప్పం మండలం దేవళంపేటలో అంబేద్కర్ విగ్రహానికి నిప్పు ఉద్దేశపూర్వకంగా జరిగింది కాదని, అనుకోని విధంగా జరిగిందని జిల్లా ఎస్పీ తుషార్‌డూడి తెలిపారు. సోమవారం చిత్తూరు పోలీస్ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడారు. సర్పంచి గోవిందయ్య కుట్రకోణం ఉందన్న అనుమానంతో అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన సంఘటనలో అతనిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం రాత్రి అంబేద్కర్ విగ్రహం దగ్ధమైన ఘటన నేపథ్యంలో శనివారం దేవళంపేట సర్పంచి గోవిందయ్య, దళితులు,బీసీలతో కలిసి రాస్తారోకో చేశారు. స్థానిక పోలీసులు స్పందించలేదని నిరసన వ్యక్తం చేశారు. అదేరోజు సమాచారం అందుకున్న చిత్తూరు ఎస్పీ తుషార్ డూడి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ ఘటనకు గ్రామంలోని టిడిపి నాయకుడు సతీష్‌నాయుడు కారణమని సర్పంచి గోవిందయ్య ఆ సందర్భంగా గట్టిగా వాదించారు.

దేవళంపేటలో అంబేద్కర్ విగ్రహం దహనంపై బొమ్మనపల్లి పంచాయతీ కార్యదర్శి జి.రాము నుంచి ఫిర్యాదు తీసుకుని ఎస్ఐ వెంకటసుబ్బయ్య కేసు నమోదు చేసి విచారణ చేపట్టామని ఎస్పీ సోమవారం మీడియాకు తెలిపారు. ఘటనపై విచారణ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. దీంతోపాటు క్లూస్‌టీం, సిసి కెమెరాల ఫుటేజీలతో పాటు ఘటనా స్థలంలోని నివాసితులు, ఇతర సాంకేతిక అంశాల ఆధారంగా దర్యాప్తు చేశామన్నారు. ప్రమాదవశాత్తు జరిగిన ఘటనను ఆసరాగా చేసుకున్న సర్పంచి గోవిందయ్య ప్రత్యర్థులపై కక్ష తీర్చుకునే ప్రయత్నం చేశారనే అనుమానం ఉందన్నారు. ఈ కేసులో 12 మందిని విచారించినట్లు చెప్పారు. నగరి డిఎస్‌పి సయ్యద్ మహ్మద్ అజీజ్ నేతృత్వంలో కార్వేటినగరం ఇన్‌స్పెక్టర్ హనుమంతప్ప, వెదురుకుప్పం ఎస్ఐతో కలిసి మూడు బృందాలుగా విచారణ చేపట్టినట్లు చెప్పారు.

దేవళంపేటలో సంతగేటు వద్ద అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ విగ్రహానికి సమీపంలోనే సులోచన చినబంకు ఏర్పాటు చేసుకున్నారు. అందులో గుర్తు తెలియని వ్యక్తి ఈ నెల 2న అర్ధరాత్రి నిప్పు పెట్టడంతో మంటలు చెలరేగాయి. ఈ పొగ వల్ల విగ్రహం దెబ్బతింది. అక్కడికి ఫోరెన్సిక్, డాగ్‌స్క్వాడ్, క్లూస్ టీంలు వెళ్లాయి. అన్ని రకాల ఆధారాలను సేకరించారు. దేవళంపేటలో వేకువజామున జరిగిన ఈ ఘటనకు సంబంధించి సాంకేతికంగా సెల్‌డేటా కూడా సేకరించినట్లు చెప్పారు. శనివారం వేకువజామున రెండు మూడు గంటల ప్రాంతంలో అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ఘటన జరిగిన ప్రదేశానికి సమీపంలో దిల్షాద్ నివాసం ఉంటున్నారు. ఆమె ఇంట్లో పనిమనిషి మీనాక్షి మొదట చూసినట్లు విచారణలో తేలిందని ఎస్పీ చెప్పారు. వెంటనే దిల్షాద్‌కు చెప్పారు. దిల్షాద్ ద్వారా విషయం తెలిసిన సులోచన సర్పంచికి తెలిపారు. ఈ కోణమే అంబేద్కర్ విగ్రహం దగ్ధం కేసులో చిక్కుముడి వీడిందని ఎస్పీ వివరించారు. ఘటన జరిగిన వెంటనే పోలీసులకు చెప్పకపోవడం వెనుక దాగి ఉన్న కుట్రను దర్యాప్తు బృందాలు తేల్చాయని తెలిపారు. అంబేద్కర్ విగ్రహానికి సమీపంలోదగ్ధమైన షాపు యజమాని సులోచనను సర్పంచి గోవిందయ్య మేనేజ్ చేశారని బయట పడిందన్నారు.షాపు కాలిపోయిన బాధితురాలు సులోచనతో సర్పంచుకు ఆర్థిక లావాదేవీలు ఉన్నాయి. ఈ సంఘటన ద్వారా ప్రత్యర్థి సతీష్‌నాయుడుపై నెపం నెట్టి, సంచలనం సృష్టించాలని ప్రయత్నించారని, తన పదవీకాలంలోనే మంచి ప్రదేశంలో దుకాణం ఏర్పాటుకు స్థలం కేటాయిస్తానని సులోచనను సర్పంచి గోవిందయ్య మభ్యపెట్టారు. అంబేద్కర్ విగ్రహ దగ్ధం ఘటన రాష్ట్ర , జాతీయ స్థాయిలో సంచలనం చేసేందుకు సర్పంచ్ వ్యవహరించడం చట్టరీత్యా నేరమని తెలిపారు. ఈ సందర్భంగా మొత్తం 12 మంది వ్యక్తులను తాము విచారించామన్నారు.

నేడు నారావారిపల్లికి చంద్రబాబు

ప్రజాశక్తి - చంద్రగిరి: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సోదరుడు మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడి విస్తరణ (11వ నెల బట్టలు పెట్టే కార్యక్రమం) కార్యక్రమానికి ఏర్పాట్లును అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. ఈ సందర్భంగా సీఎం వ్యవసాయ పొలంలో నారా రామ్మూర్తి నాయుడు ఘాట్ నిర్మించారు. ఈ కార్యక్రమానికి సిఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ వస్తుండడంతో నారావారిపల్లెకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు హాజరు కానున్న నేపథ్యంలో నారా అభిమానుల రాకకోసం సుమారు 10 వేలకు పైగా టీడీపీ నాయకులు, కార్యకర్తలకు భోజన ఏర్పాట్లు చేస్తున్నారు. సీఎం ఇంటి సమీపంలో సంతాప సభ ఏర్పాటు చేసి, నివాళులు అర్పించడానికి ప్రత్యేక షెడ్డు ఏర్పాటు చేసారు. ఇప్పటికే నారావారిపల్లెకు మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు సతీమణి నారా ఇందిర, ఆయన పెద్ద కుమారుడు నారా గిరీష్ చేరుకోగా, సోమవారం మధ్యాహ్నం చిన్న కుమారుడు సినీ హీరో నారా రోహిత్, సాయంత్రం 6 గంటలకు సీఎం సతీమణి నారా భువనేశ్వరి నారావారిపల్లెకు చేరుకున్నారు. విస్తర కార్యక్రమం సందర్భంగా ముఖ్యమంత్రి నారావారిపల్లి పర్యటన నిమిత్తం రానున్న నేపథ్యంలో తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, అధికారులు, ఎ.రంగంపేట హైస్కూల్ వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్ నుండి నారావారిపల్లెలో సీఎం ఇంటి వరకు కాన్వాయ్ రిహార్సల్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీలు పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను సమీక్షించారు. ముఖ్యమంత్రి సజావుగా, భద్రతా పరంగా ఎటువంటి అంతరాయం లేకుండా జరిగేలా సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. అదేవిధంగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్రెడ్డి, యాదవ కార్పోరేషన్ చైర్మన్ నరసింహయాదవ్, తిరుపతి గంగమ్మగుడి చైర్మన్ మహేష్, పారిశ్రామిక వేత్త ఏవీ రమణమూర్తి కూడా నారావారిపల్లెలో జరిగే ఏర్పాట్లును పర్యవేక్షిస్తున్నారు. సీఎం నారావారిపల్లె పర్యటన ఏర్పాట్లలో పోలీస్, ఫైర్, హెల్త్, విద్యుత్, మున్సిపల్, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ కార్యక్రమానికి మంగళవారం ఉదయం 11.10 గంటలకు చేరుకుని, అదేరోజు మధ్యాహ్నం తిరిగి వెళ్లనున్నారు.

'అపోలో' విద్యార్థికి అరుదైన గౌరవం

రాజ్‌భవన్‌లో రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న డి.రెడ్డిజీష్ణ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ది అపోలో యూనివర్శిటీ విద్యార్థి డి.రెడ్డి జీష్ణ దేశస్థాయిలో అరుదైన గౌరవాన్ని సాధించారు. జాతీయ సేవా పథకం (ఎన్ఎస్-ఎస్) 2022-23 సంవత్సరానికి గాను వాలంటీర్ విభాగంలో జాతీయస్థాయి ఉత్తమ సేవాపురస్కారాన్ని సోమవారం న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులమీదుగా స్వీకరించారు. డి.రెడ్డి జీష్ణ అక్షరా ఆబ్యాస్ టిసోరి మాంటిసోరి ఇంటర్నేషనల్ ప్రీ స్కూల్ వ్యవస్థాపకురాలు పూజారి ఆదిలక్ష్మి కుమారుడు. జీష్ణ అపోలో యనివర్శిటీ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో ఎంబిఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. ఆయన సమాజ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ అనేక గ్రామీణ ప్రాంతాల్లో ప్రజాప్రయోజన కార్యక్రమాలు చేపట్టారు. ఆరోగ్య అవగాహన, పర్యావరణ సంరక్షణ, రక్తదానం, గ్రామాల్లో శుభ్రతా కార్యక్రమాలు, మహిళా శ్రేయస్సు వంటి రంగాల్లో విశేషంగా సేవలందించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలలో మాసిక పరిశుభ్రతపై అవగాహన కల్పించి అవసరమైన ప్యాడ్లను పంపిణీ చేశారు. అలాగే ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదవిద్యార్థుల విద్యా ఫీజులు చెల్లించి సాయం చేశారు. చిత్తూరు పట్టణంలో వర్షపు నీటినిల్వ నిర్మాణాలు చేపట్టి, విద్యుత్, ఇంధన పొదుపుపై ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారు. ఇప్పటివరకు ఆయన 11,130 మొక్కలను నాటడంతో పాటు, పలు రక్తదాన శిబిరాలను నిర్వహించి 21 సార్లు రక్తదానం చేశారు. సామాజిక సేవలో చూపిన అంకితభావానికి గుర్తింపుగా, జీష్ణకు గతంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉత్తమ జాతీయ సేవాపథకం వాలంటీర్ పురస్కారం కూడా లభించింది. దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లలో అత్యుత్తమ సేవలందించిన కొద్దిమందిని మాత్రమే ఈ జాతీయ గౌరవానికి ఎంపిక చేస్తారు. జీష్ణ రాష్ట్రపతి నుంచి అవార్డు అందుకోవడం యూనివర్శిటీకి గర్వకారణమని, ఆయన కృషి విద్యార్థులందరికీ స్ఫూర్తిదాయకమని ది అపోలో యూనిర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ హెచ్. వినోద్‌భట్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.పోతరాజు, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ డీన్ డాక్టర్ రామయ్య ఇటుమల్ల, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ హేమాద్రిరెడ్డి అభినందించారు.

వినాయకుని సేవలో కర్ణాటక హైకోర్టు జడ్జి

ప్రజాశక్తి- ఐరాల: శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అరవింద్ సోమవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వీరికి ఆలయ ఏఈఓ రవీంద్రబాబు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు, చిత్తూరు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై

నేడు చలో విజయవాడ

ప్రజాశక్తి- యాదమరి: ఉపాధ్యాయ సంఘాలు ఈనెల 7వ తేదీ మంగళవారం తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఫ్యాప్టో పిలుపునిచ్చింది. సోమవారం మండల వనరుల కేంద్రం వద్ద ఫ్యాప్టోలోని ఉపాధ్యాయ సంఘాల నాయకులు చలో విజయవాడ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. చిత్తూరు ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ మునీర్ అహ్మద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు కావస్తున్నా ఇంతవరకు ఉద్యోగ సంఘాలను కనీసం చర్చలకు పిలిపించి ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం పై దృష్టి సారించలేదన్నారు. రాష్ట్ర ఫ్యాప్టో ఆధ్వర్యంలో వివిధ డిమాండ్ల పరిష్కార నిమిత్తం చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమానికి ఉపాధ్యాయులు పెద్దఎత్తున తరలివచ్చి ఫ్యాప్టో ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం పిళ్లై, మణిరెడ్డి, సురేష్, పార్థసారథి, సుల్తాన్, సర్దార్, మూర్తి, రంగనాథం, ఓబుల్ రెడ్డి పాల్గొన్నారు.

అలసత్వం చేయకండి.. కలెక్టర్

పిజిఆర్ఎస్‌కు 274 వినతులు

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించరాదని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన 274 అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. కలెక్టర్‌తో పాటు అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్ర పాడేల్, డిఆర్ఓ కె.మోహన్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ కుసుమ కుమారి, చిత్తూరు ఆర్డీవో శ్రీనివాసులు, వివిధ శాఖల జిల్లా అధికారులు ప్రజల నుంచి అర్జీ స్వీకరించే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని పిజిఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట కాలపరిమితులో పరిష్కరించాలని, అలసత్వం వహించరాదని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, సర్వేశాఖకు సంబంధించి 177, ఐసిడిఎస్ 2, పోలీస్ 5, పంచాయతీ రాజ్ 4, ఇరిగేషన్ 7, వ్యవసాయ శాఖ 2, విద్యాశాఖ 2, రిజిస్ట్రేషన్, స్టాంపులు 2, డిఎస్ఓ 4, డిఆర్‌డిఏ 21, ఉద్యాన శాఖ 1, ఏపి ఎస్‌పిడిసిఎల్ 10, సర్వ శిక్షా అభియాన్ 6, పశు సంవర్ధక శాఖ 4, డిపిఓ 6, హౌసింగ్ 2, డ్వామా 7, ఎంప్లాయ్మెంట్ ఆఫీసర్ 3, ట్రైబల్ వెల్ఫేర్ 1, బిసి వెల్ఫేర్ 1, డిఎం అండ్ హెచ్ఓ 3, డిసిహెచ్ఎస్ 2, ఆర్ అండ్ బి 2 అర్జీలు అందాయి.

ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ సుమిత్ కుమార్

సమస్యలను త్వరగా పరిష్కరించాలి

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం: తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీల్లోని సమస్యలను త్వరగా పరిస్కరించాలని తహసిల్దార్ లోకనాథ పిళ్లై రెవెన్యూ సిబ్బందికి సూచించారు. ఈకార్యక్రమంలో భాగంగా పొజిషన్ సర్టిఫికెట్ 8, మ్యూటేషన్ 3, రేషన్ కార్డ్ 4, దారి సమస్యలపై3 అర్జీలతో కలిసి మొత్తం 18 అర్జీలు అందాయని, వీటిలో ఐదు సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం కాగా మిగిలినవి దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు.

కార్వేటినగరం: ప్రతి సోమవారం మండల స్థాయిలలో నిర్వహించే ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి సమస్యలతో కూడిన అర్జీలను తహశీల్దార్ నాగరాజు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సమస్యలపై 8 ఫిర్యాదు ప్రజల వద్ద నుండి స్వీకరించినట్లు తెలిపారు. ఫిర్యాదుల పరిష్కారానికి నిర్ణీత కాలవ్యవధి లోపల పరిష్కరిస్తామని తహశీల్దార్ తెలిపారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్ఆర్‌పురం తహశీల్దార్ లోకనాథ పిళ్లై

పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు

చిత్తూరుఅర్బన్ : చిత్తూరు నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు 15 వినతులు వచ్చినట్లు కమిషనర్ పి.నరసింహ ప్రసాద్ తెలిపారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో సహాయ కమిషనర్ ఎ.ప్రసాద్ ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. అర్జీలపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. సోమవారం నాటి కార్యక్రమంలో ఇంజనీరింగ్ 6, పింఛను 4, ప్రణాళిక విభాగం 2, ప్రజారోగ్య విభాగం 2, టిడ్కో 1 చొప్పున మొత్తం 15 వినతులు అందినట్లు కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో ఎంఈ వెంకట రామిరెడ్డి, ఏసీపీ నాగేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రజల నుండి వినతులను అందుకుంటున్న అసిస్టెంట్ కమిషనర్

పేదల భూ సమస్యలపై సిపిఎం పోరాటం

జిల్లా సమావేశంలో పలు తీర్మాణాలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లాలో ఉన్న ప్రజాసమస్యల పరిష్కారం కోసం ప్రధానంగా పేదల భూ సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయాలని సోమవారం చిత్తూరులో జరిగిన సిపిఎం జిల్లా సమావేశంలో పలు తీర్మానాలు చేయడం జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కన్వీనర్ వాడ గంగరాజు మాట్లాడుతూ పేదలు అనేకమంది భూ సమస్యలతో బాధపడుతున్నారని రెవెన్యూ అధికారులు ఆ సమస్యలు పరిష్కారం కోసం చొరవ చూపాలన్నారు. జిల్లాలో మామిడి రైతులకు ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల ప్రకారం పరిశ్రమ యాజమాన్యాలు రూ.8లు చెల్లించడం లేదని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. వర్షాలు కారణంగా నష్టపోయిన పంటలకు శాస్త్రీయ పద్ధతులలో నష్టపరిహారం గుర్తించి చెల్లించాలని, అదేవిధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజల్లో చైతన్యం కలిగించడానికి విస్తృత ప్రచారం చేయాలని తీర్మానించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పది ప్రభుత్వ ఆసుపత్రులను, పిపిపి కింద ప్రైవేటుపరం చేయడానికి పూనుకోవడం దారుణమని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. పరిశ్రమల్లోనూ ఇతర చోట్ల పనిచేసే వారికి 13 గంటలు పనివిధానాన్ని అసెంబ్లీలో బిల్లు ప్రవేశ పెట్టడం దారుణమని దాన్ని విరమించుకోవాలన్నారు. అమెరికా అధ్యక్షులు ట్రంప్ మనదేశంలో అనేక వస్తువులపై భారీ స్థాయిలో విధించడాన్ని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అడ్డుకోకపోవడం దారుణమని దీని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేసి చైతన్యవంతం చేయాలని తీర్మానించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు సురేంద్ర, గిరిధర్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కమిటీ సమావేశం మాట్లాడుతున్న గంగరాజు

స్వచ్ఛతలో అందరూ భాగస్వాములు కావాలి : కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: స్వచ్ఛతలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం నాగయ్య కళాక్షేత్రంలో కలెక్టర్ అధ్యక్షతన స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు జిల్లా స్థాయి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తోపాటు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీ మోహన్, విశిష్ట అతిథిగా గన్నవరం ఎమ్మెల్యే ఎర్లగడ్డ వెంకట్రావు, మేయర్ ఆముద, చుడా చైర్‌పర్సన్ కటారి హేమలత, డిసిసిబి ఛైర్మన్ అమాస రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్వచ్ఛత, శానిటేషన్ పైన ఆలోచన చేయాలి, స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛత కార్పొరేషన్ మన జిల్లాకు రాష్ట్రస్థాయిలో 7 అవార్డులు వచ్చాయని, జిల్లా స్థాయిలో 55 మందికి అవార్డులు అందిస్తున్నట్లు తెలిపారు. స్వచ్ఛ నగర, మండలాలు, స్వచ్ఛ గ్రామ పంచాయతీలు, స్వచ్ఛ పాఠశాలలు, స్వచ్ఛ ఆసుపత్రులు, స్వచ్ఛ కార్యాలయాలు, స్వచ్ఛ రైతు బజార్లు, స్వచ్ఛ బస్ స్టేషన్లు, స్వచ్ఛ పరిశ్రమలు మొదలైన వివిధ విభాగాలలో అవార్డులకు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రోత్సాహక అవార్డులు - 2025కు, స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల కింద స్వచ్ఛతా కార్యకలాపాలపై చేసిన ప్రశంశనీయ కృషిని గుర్తించడానికి ప్రభుత్వం అవార్డులను అందజేయడం జరిగిందని తెలిపారు. చిత్తూరు, పూతలపట్టు ఎమ్మెల్యేలు మాట్లాడుతూ 2026 సంవత్సరం నాటికి జిల్లాకు 100 అవార్డులు రావాలి అందుకు ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. అనంతరం గన్నవరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అమరావతి రాజధానికి 59 వేల కోట్లతో 4 సంవత్సరాల కాలంలో పూర్తి చేయడానికి, పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాడని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో, మున్సిపల్ కమిషనర్, మున్సిపాలిటీ కార్పొరేటర్లు, అవార్డు గ్రహీతలు పాల్గొన్నారు.

కుప్పం: ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా రాష్ట్రస్థాయి అవార్డును కుప్పం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రావు అందుకున్నారు. సోమవారం విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి స్వచ్ఛ్ ఆంధ్ర -2025 అవార్డుల పంపిణీ కార్యక్రమంలో స్వచ్ఛ మున్సిపాలిటీగా కుప్పం పురపాలక సంఘం ఎంపిక కావడం జరిగింది. ఈ అవార్డు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా కుప్పం పురపాలక సంఘం కమిషనర్ శ్రీనివాస రావు అందుకున్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా కుప్పం మండలం ఎన్.కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు స్వచ్ఛ హాస్పిటల్‌గా చిత్తూరు జిల్లాలో ప్రథమ స్థానం దక్కింది. చిత్తూరులో కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్యేలు గురజాల జగన్మోహన్, మురళీమోహన్ చేతుల మీదుగా స్వచ్ఛ హాస్పిటల్ అవార్డును ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ సుభాష్ రాజా అందుకున్నారు.

పలమనేరు: పలమనేరు మున్సిపాలిటీ రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపికైంది సోమవారం పలమనేరు మున్సిపాలిటీకి స్వచ్ఛ ఆంధ్ర - 2025 అవార్డును ముఖ్యమంత్రి చేతుల మీదుగా అవార్డు పలమనేరు మున్సిపల్ కమిషనర్ ఎన్వీ రమణారెడ్డి అందుకున్నారు. అలాగే పలమనేరు ఏరియా ఆసుపత్రికి స్వచ్ఛ ఆంధ్ర - 2025 అవార్డు కలెక్టర్ సుమిత్ కుమార్ చేతులు మీదుగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మమతా రాణి అందుకున్నారు.

పుంగనూరు: సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన స్వచ్ఛ ఆంధ్ర అవార్డులను పంపిణీ కార్యక్రమంలో పుంగనూరు మున్సిపాలిటీకి స్వచ్ఛ మున్సిపాలిటీగా జిల్లాలో ప్రథమ స్థానం, రాష్ట్ర రేటింగ్‌లో7వ స్థానం వచ్చింది. మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డికి జిల్లా కలెక్టర్ అవార్డును అందజేశారు.

సోమల: సోమల మండలం ఇరికిపెంట పంచాయతీ పార్వతీనగర్ (హరిజనవాడ) అంగన్వాడీ కేంద్రాన్ని స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఎంపిక కావడంతో సోమవారం జిల్లా కేంద్రంలో కలెక్టర్ చేతుల మీదుగా అవార్డును అంగన్వాడీ కార్యకర్త యశోద స్వీకరించారు.

కుప్పం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు


పలమనేరు కమిషనర్ ఎన్వీ.రమణారెడ్డి

పుంగనూరు మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి

సోమల అంగన్వాడీ యశోద

నేడు వాల్మీకి జయంతి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మంగళవారం వాల్మీకి జయంతి కార్యక్రమాలు అధికారికంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయిలో ఈనెల 7న మంగళవారం జిల్లా సచివాలయంలోని వివేకానంద భవన్‌లో ఉదయం 10.30 గంటలకు మహర్షి వాల్మీకి జయంతి అధికారిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా మహర్షి వాల్మీకి చిత్ర పటానికి పూల మాలలు వేసి అంజలి ఘటించడం జరుగుతుందన్నారు.

చెక్‌పోస్ట్ కూడలిలో ట్రాఫిక్ సమస్యలు

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని చెక్‌పోస్ట్ కూడలిలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా మారడంతో వాహనదారులు తరచూ ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుకు ఇరు వైపులా చిరు వ్యాపారులు స్థలాన్ని ఆక్రమించుకోవడంతో ఈప్రాంతం ఇరుకుగా మారింది. దీంతో వాహనదారులు రాకపోకలకు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాలనుండి వచ్చే భారీ వాహనాలు కూడా ఈ దారిగుండా ప్రయాణిస్తుండటంతో ట్రాఫిక్ సమస్య మరింత కష్టతరంగా మారుతోంది. ఇప్పటికే ఇక్కడ రోడ్డు చాలా ఇరుకుగా ఉంది, ఇక ట్రాఫిక్ జామ్ అయితే కదిలే పరిస్థితి కూడా ఉండటం లేదని పోలీసులు చొరవ చూపి వారపు సంత, ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్‌ను నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి- పెద్దపంజాణి: రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం విద్యార్థులకు 7వ తేదీ మంగళవారం వ్యాసరచన వక్తృత్వపోటీలను నిర్వహించాలని ఎంఈఓ బాలాజీ విద్యాశాఖ అధికారులకు సూచించారు. సోమవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ఆన్లైన్ ద్వారా జరిగిన జీఎస్టీ సమావేశంలో ఎంపీడీఓ బాలాజీ, డిప్యూటీ ఎంపీడీఓ శారదా దేవి, మండల విద్యాశాఖ అధికారి గోపాల్ రెడ్డి, జీఎస్టీ నోడల్ ఆఫీసర్ ఎస్వీ ప్రసాద్, ఏఈఓ సివి మురళి, పంచాయతీ కార్యదర్శులు బాలాజీ, జయశ్రీ పాల్గొన్నారు.

జస్టిస్ గోపాల్ గౌడ్ జన్మదిన వేడుకల్లో వేణుగోపాల్ రెడ్డి

ప్రజాశక్తి- పుంగనూరు: కర్ణాటక రాష్ట్రం చింతామణిలో జరిగిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గోపాల గౌడ్ జన్మదిన వేడుకకు ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. ఆయనతో పాటు పుంగనూరు నియోజకవర్గ జనసేనా నాయకులు వేణు గోపాల్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా జస్టిస్ గోపాల్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఉడా చైర్మన్ ప్రమాణ స్వీకారంలో ఎమ్మెల్సీ

ప్రజాశక్తి- కుప్పం: పిఎంకె ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు ప్రమాణ స్వీకారానికి కుప్పం నియోజకవర్గంలో టిడిపి నేతలు భారీగా తరలివెళ్లారు. మదనపల్లి ఉడా కార్యాలయంలో చైర్మన్‌గా డాక్టర్ సురేష్ బాబు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి కుప్పం నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల నుండి టిడిపి శ్రేణులు భారీగా తరలివెళ్లారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం తో పాటు టిడిపి నేతలు డాక్టర్ సురేష్‌ను ఘనంగా సత్కరించారు.

సురేష్ బాబుకు సన్మానం

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి : కుప్పం పట్టణానికి చెందిన డాక్టర్ బిఆర్.సురేష్ బాబు పీకేఎం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఉడా) చైర్మన్‌గా సోమవారం మదనపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో అధికారికంగా ప్రమాణస్వీకారం చేశారు. కుప్పం, పలమనేరు, మదనపల్లి డివిజన్లను కవరే చేస్తూ సేవలందించనున్న ఉడా ఛైర్మన్‌గా ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బిఎం.రాధ కిషోర్ గౌడు, పలమనేరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు భువనచంద్ర గౌడు పాల్గొన్నారు. అనంతరం వారు సురేష్ బాబును శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. వారివెంట నాగరాజు, పలని, మంజు, సుబ్బయ్య, రమేష్, కృష్ణమూర్తి, శివ ఉన్నారు.

అవగాహనతోనే నిర్మూలన

ప్రజాశక్తి- విజయపురం (నగరి) : ఎయిడ్స్ పట్ల సమాజంలోని ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉంటే ఎయిడ్స్‌ను నిర్మూలించవచ్చని స్థానిక పీసీఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటాచలపతి అన్నారు. సోమవారం కళాశాలలో రెడ్ రిబన్‌క్లబ్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎయిడ్స్ అంటువ్యాధి కాదని అవగాహన పెంచుకుంటే ఈ వ్యాధి నుంచి బయటపడవచ్చన్నారు. రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ హరిబాబు, ఏఎన్ఎం సుగుణ, మహిళా పోలీస్ మంజుల, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి

నిప్పు పెట్టిన వారిని కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి- పెద్దపంజాణి: వెదురుకుప్పం మండలం దేవలంపేట గ్రామంలోడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన వారిని కఠినంగా శిక్షించాలని మండల మాలమహానాడు అధ్యక్షుడు టిఎం. మంజునాథ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన తెలిపారు. మాల మహానాడు మండల అధ్యక్షుడు మంజునాథ్, జిల్లా ప్రచార కార్యదర్శి తిప్పయ్య, మండల ప్రచార కార్యదర్శి శివయ్య, కమిటీ సభ్యులు గంగులప్ప, బాబు, వెంకటేష్, రంగప్ప పాల్గొన్నారు.

కమ్యూనిటీ భవనానికి

స్థలం కేటాయించాలని వినతి

ప్రజాశక్తి- రామకుప్పం: మండలంలోని మనేంద్రం పంచాయతీలో మాదిగలకు కమ్యూనిటీ భవన నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని సోమవారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి సభ్యులు తహశీల్దార్ కౌలేష్‌కు వినతిపత్రం అందించారు. మనేంద్రం గ్రామంలో 30 దళిత మాదిగ కులానికి చెందిన కుటుంబాలు నివసిస్తున్నాయని, వీరంతా రోజువారి కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నరన్నారు. మాదిగ జాతి అభివృద్ధికి సామూహిక కార్యక్రమాలు, వివాహాలు, సభలు, వైద్య శిబిరాలు, యువజన మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థల కార్యకలాపాలకు ఉపయోగపడుతుందన్నారు. కావున కమ్యూనిటీ భవనం నిర్మాణం కొరకు స్థలాన్ని మంజూరు చేయాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో వెంకటేష్, విజయ్, గోవిందప్ప, రమేష్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరు ఫారెస్ట్ అధికారుల ఆధ్వర్యంలో వన్యప్రాణి వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలోని విద్యార్థినులకు వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు ఈనెల 8వ తేదీ బుధవారం బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు.

నేడు సామాజిక తనిఖీ ప్రజావేదిక

ప్రజాశక్తి -కుప్పం: కుప్పం మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం సామాజిక తనిఖీ ప్రజావేదిక బహిరంగ సభ నిర్వహించినట్లు ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఏపీఓ హరి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. కుప్పం మండల పరిధిలోని 29 గ్రామపంచాయతీలకు సంబంధించి 1.4.2024 నుండి 31.3.2025 వరకు జరిగిన ఉపాధి హామీ పనులకు సంబంధించి 18.9.2025 నుండి 29.9.2025 వరకు 18వ విడత సామాజిక పనికి నిర్వహించడం జరిగిందని దీనికి సంబంధించి మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావేదిక బహిరంగ సభను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు సంబంధిత శాఖ అధికారులు హాజరు కావాలన్నారు.

వృథాగా చెరువు నీరు

ప్రజాశక్తి- శాంతిపురం: కర్ణాటక ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలకు మండలంలోని సోగడబల్ల పెద్దచెరువు నిండిపోయింది. అయితే ఈ ఆనందం స్థానిక రైతుల్లో ఎంతోసేపు నిలవకుండా మొరవ పక్కన కాలువ తవ్వి నీటిని కిందికి వదిలేస్తున్నారు. మొరవ మరమ్మతు పనులు చేయాలనే కారణం చూపుతూ కాంట్రాక్టర్లు తమ సంపాదన కోసం విలువైన వర్షపు నీటిని వృథా చేస్తున్నారు. ప్రస్తుతం పటిష్టంగానే ఉన్న మొరవ పనులను నీటిమట్టం తగ్గాక కూడా చేయవచ్చు అని, కానీ తమ పనులకు, బిల్లులకు ఇబ్బందులు లేకుండా కాంట్రాక్టర్లు నీటిని వృథా చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. దీనిపై ఇరిగేషన్, రెవెన్యూ, మండల పరిషత్ అధికారులు సత్వరం స్పందించి నీటి వృథాను అరికట్టాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

ప్లాస్టిక్ పై స్పెషల్ డ్రైవ్

ప్రజాశక్తి- కుప్పం: కుప్పం మున్సిపాలిటీ పరిధిలో ప్లాస్టిక్ వినియోగంపై మున్సిపల్ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. స్వచ్ఛ కుప్పం స్వర్ణకుప్పం కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలో ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలని ఇదివరకే అధికారులు దుకాణదారులు, ప్రజలకు తెలియజేశారు. అయితే దుకాణదారులు సింగిల్ యూసేజ్ ప్లాస్టిక్ వాడుతున్నారన్న సమాచారంతో రెండు రోజులుగా మున్సిపల్ సిబ్బంది దుకాణాల్లో మూకుమ్మడి తనిఖీలు నిర్వహిస్తున్నారు. సోమవారం పట్టణంలోని అనేక దుకాణాల్లో మున్సిపల్ సిబ్బంది తనిఖీలు నిర్వహించి సుమారు 10 కేజీల ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకోవడంతో పాటు జరిమానాల విధించినట్లు కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. సింగిల్ యూసేజ్ ప్లాస్టిక్ నిషేధానికి ప్రజలు, వ్యాపారస్తులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఫైన్ వేసిన తర్వాత కూడా దుకాణాల్లో సింగిల్ యూసేజ్ ప్లాస్టిక్‌ను వాడితే దుకాణాల లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు.

ఉత్తమ స్వచ్ఛ రైతు బజార్‌గా కుప్పం

ప్రజాశక్తి -కుప్పం: స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర అవార్డుల కార్యక్రమంలో భాగంగా కుప్పం వ్యవసాయ మార్కెట్ యార్డుకు చిత్తూరు జిల్లా ఉత్తమ స్వచ్ఛ రైతు బజార్ అవార్డు లభించింది. కుప్పం ఏఎంసీ చైర్మన్ జీఎం రాజు, కమిటీ డైరెక్టర్లు ఉదయ్, భానుమూర్తి, సుబ్బు, పవన్ చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. జిల్లా ఉత్తమ స్వచ్ఛ రైతు బజార్ అవార్డు రావడంతో బాధ్యత మరింత పెరిగిందని రైతులకు మరింత గిట్టుబాటు ధర లభించే విధంగా కృషి చేస్తామని రాజు తెలిపారు. కుప్పం వ్యవసాయ మార్కెట్ యార్డును మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలి

ప్రజాశక్తి- బంగారుపాళ్యం

వైఎస్ఆర్సిపిని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలని పూతలపట్టు నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ సునీల్ కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జడ్పీ మాజీ చైర్మన్ కుమార్ రాజా స్వగృహంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి తిరిగి అధికారం చేపట్టేందుకు గ్రామస్థాయి నుండి కార్యకర్తలు బలోపేతం చేయాలని అధికారపార్టీ చేస్తున్న తప్పులను ఎప్పటికప్పుడు విమర్శిస్తూ రాబోవు ఎన్నికల్లో అధికారం చేపట్టేందుకు పనిచేయాలన్నారు. అనంతరం నూతనంగా ఎంపికైన రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ లలితకుమారికి దృశ్యాలవులతో సత్కరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి, నాయకులు థామస్, ఫిరోజ్ అహ్మద్, సర్దార్, కిషోర్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

చెరువును తలపిస్తున్న పాఠశాల ఆవరణం

ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరు మున్సిపల్ పరిధిలోని బొమ్మిదొడ్డి ప్రాథమిక పాఠశాల ఆవరణం వర్షంపు నీరు నిల్వచేరి చెరువు తలపిస్తోంది. గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు పాఠశాల ప్రాంగణం మొత్తం నీరు చేరి విద్యార్థులు నడవడానికి కూడా ఇబ్బందికరంగా మారింది. వర్షపునీరు నిల్వ ఉండడంతో దోమలు పెరిగి విద్యార్థులు విషజ్వరాల బారినపడే ప్రమాదముందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే స్కూల్ ఆవరణలో నీటిని మళ్లించి విద్యార్థులకు ఇబ్బందిలేకుండా చేయాలని కోరుతున్నారు.

పాఠశాల ఆవరణలో నిల్వ చేరిన వర్షపు నీరు

జీఎస్టీ 2.0పై అవగాహన

ప్రజాశక్తి- విజయపురం (నగరి): స్థానిక ప్రభుత్వ డిగ్రీకళాశాలలో కామర్స్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. వేణుగోపాల్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. తృతీయ సంవత్సరం విద్యార్థులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జీఎస్టీ 2.0లో తీసుకువచ్చిన సంస్కరణలను, రెండు విభాగాలుగా 5 శాతం. 18 శాతం గా జీఎస్టీని విభజించిన తీరును వివరించారు. కామర్స్ విభాగం ఇన్‌చార్జి డాక్టర్ భాస్కర్, అధ్యాపకులు డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ రెడ్డినాయక్, డాక్టర్ గోపి పాల్గొన్నారు.

పెద్దపంజాణి: మండలంలోని దుకాణదారులకు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ కరపత్రాలను మండలం నోడల్ ఆఫీసర్ ఎస్వీ ప్రసాద్, మండల స్థాయి అధికారులు పంపిణీ చేశారు. సోమవారం శంకర్రాయల పేట, శివాడి, అప్పినపల్లి, చామనేరు, అమ్మరాజుపల్లి, రాజుపల్లి, పెద్దవెలగటూరు, కోగిలేరు సచివాలయాలలో అధికారులు జీఎస్టీ తగ్గింపుపై గ్రామస్తులకు ప్రజలకు రైతులకు వ్యాపారస్తులకు అవగాహన కల్పించారు. ఏఈఓ సివి మురళి, పంచాయతీ కార్యదర్శులు బాలాజీ, హరిత, రామానుజులు, వాణి, రిజ్వానా, రెడ్డి కుమార్, పద్మనాభరెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వెదురుకుప్పం: మండలంలోని డాక్టర్ వైఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో జీఎస్టీ 2.0పై అవగాహన కార్యక్రమం సోమవారం జరిగింది. ప్రిన్సిపాల్ డాక్టర్ బి.అన్నపూర్ణ శారద, సంతబైలు పంచాయితీ కార్యదర్శి ఉమా శంకర్ రెడ్డి, కామర్స విభాగం అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్వేటినగరం: జీఎస్టీ తగ్గింపు పేద మధ్యతరగతి కుటుంబాలకు ఒక వరమని జీఎస్టీ నోడల్ అధికారి సురేష్ బాబు అన్నారు. సోమవారం కార్వేటినగరంలో తగ్గిన జీఎస్టీపై ఈవో నాగరత్నమ్మ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. పంచాయతీ కార్యదర్శి సెల్వి, డిజిటల్ అసిస్టెంట్ రోజ, సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ప్రణాళిక సిద్ధం: ఎమ్మెల్యే

ప్రజాశక్తి- ఐరాల: చిత్తూరు లక్ష్మీనగర్ కాలనీలోని ఎమ్మెల్యే కార్యాలయంలో పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ మండల అధికారులతో పలు అభివృద్ధి పనుల కార్యాచరణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో ఎంజిఎన్ఆర్ఈజిఎస్ కింద ఇప్పటి వరకూ పూర్తి అయిన పనుల వివరాలు, అలాగే కొనసాగిస్తున్న పనుల వివరాలు పురోగతి నివేదికను ఎమ్మెల్యేకు అధికారులు సమర్పించడంతోపాటు కొత్త పనుల అంచనా వివరాలను తెలియజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామం అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని, ప్రత్యక్షంగా ప్రజలకు ప్రయోజనం చేకూరే పనులకు అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. పనులు సమయానికి, నాణ్యతతో పూర్తి చేయడం ప్రతి అధికారి బాధ్యత అని పేర్కొన్నారు. మండల అధ్యక్షులు గంగారపు హరిబాబు నాయుడు, నియోజకవర్గం పోల్ మేనేజ్మెంట్ కో–ఆర్డినేటర్ గిరిధర్ బాబు, ఏపీవో సంధ్యారాణి, మండల అధికారులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు వినతి

ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరు ఏరియా ఆసుపత్రిలోని పారిశుద్ధ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ సిఐటియు జిల్లా అధ్యక్షులు గిరిధర్ గుప్తా డిమాండ్ చేశారు. పలమనేరు మున్సిపాలిటీలో ప్రభుత్వ ప్రాంతీయ హాస్పిటల్‌లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల సమస్యలపు వెంటనే పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఆసుపత్రి ఆర్ఎం సాయి కిరణ్‌కి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో లోకేష్ , బుజ్జమ్మ, గీత లతా, విజయమ్మ, లలిత, మధు, నారాయణమ్మ పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు గిరిధర్ గుప్తా

వన్యప్రాణులను వేటాడటం నేరం

ప్రజాశక్తి- కార్వేటినగరం: వన్యప్రాణులను, వేటాడడం చట్టరీత్య నేరమని అటవీశాఖ అధికారి వెంకటసుబ్బయ్య అన్నారు. సోమవారం జిల్లా విద్యాశిక్షణా సంస్థ డైట్లో విద్యార్థులకు వైస్ ప్రిన్సిపాల్ దాము ఆధ్వర్యంలో వన్యప్రాణులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ అటవీ ప్రాంతాల్లో జీవించే అరుదైన వన్య ప్రాణులను రక్షించే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని, వేటాడడం చట్టరీత్య నేరమన్నారు. అటవీ జంతువులను వేటాడితే వారిపై కేసు నమోదు చేసి శిక్షించడం జరుగుతుందన్నారు. జనారణ్యానికి వచ్చే వన్యప్రాణులను రక్షించి వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. అనంతరం డైట్ వైస్ ప్రిన్సిపాల్ దాము మాట్లాడుతూ అటవీ జంతులను ప్రేమించి రక్షించాలన్నారు. జింకలు, నెమళ్ల, దుప్పులు వంటి జంతువులు అరుదుగా జనార్యణానికి వస్తుంటాయని వాటికి ఎలాంటి హాని తలపెట్టకూడదని పేర్కొన్నారు. అనంతరం పన్యప్రాణుల సంరక్షణపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందించారు. డీఆర్వో ఆనందరెడ్డి, ఎఫ్ఎస్వో లోకేష్, బీట్ అధికారులు వినోద్. గంగులయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

క్రైం న్యూస్

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలోని బేరిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు బేరిపల్లి గ్రామానికి చెందిన పాల్గొన మందడి కుమారుడు మనీ (48) గ్రామంలోని వినాయకుని ఆలయం నిర్మిస్తూ ఉండగా విద్యుత్ స్తంభం నుండి గుడి కోసం అమర్చిన విద్యుత్ వైర్లు ప్రమాదవశాత్తు తాకడంతో విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వాహనం ఢీకొని వృద్ధురాలు మృతి

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: ఐచర్ వాహనం ఢీకొనడంతో ఓ వృద్ధురాలు మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలోని కేజీ సత్రం వద్ద చోటు చేసుకుంది. సీఐ శ్రీనివాసులు ఇచ్చిన సమాచారం మేరకు మండలంలోని కుమ్మరపల్లి గ్రామానికి చెందిన మునిస్వామి భార్య రాజమ్మ (70) గ్రామం నుండి చిత్తూరుకు వెళ్లేందుకు రోడ్డు దాటుతుండగా చిత్తూరు నుండి పలమనేరు వెళుతున్న ఐచర్ వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆమెకి తీవ్రగాయాలు కాగా 108 వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది. శవపరీక్ష నిమిత్తం బంగారుపాలెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

అక్రమ మద్యం ధ్వంసం

ప్రజాశక్తి- శాంతిపురం: మండలంలోని రాళ్లబూదుగూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో స్వాధీనం చేసుకున్న కర్ణాటక అక్రమ మద్యంను సోమవారం రాళ్లబూదుగూరు చెరువు సమీపంలో జెసిబి సహాయంతో పోలీసులు ధ్వంసం చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ క్రిష్ణ కిషోర్‌రెడ్డి సమక్షంలో మొత్తం 8,388 అక్రమ మద్యం బాటిళ్లను ధ్వం చేసినట్లు ఎస్సై నరేష్ తెలిపారు.

ప్రయాణికులు అలర్ట్‌గా ఉండాలి : సిఐ

ప్రజాశక్తి- పలమనేరు: పలమనేరు బస్టాండ్ పరిసరాల్లో ఇటీవల దొంగతనాల కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రయాణికులను అప్రమత్తంగా ఉండాలని సీఐ మురళీ మోహన్ తెలిపారు. సోమవారం పలమనేరు బస్టాండ్ పరిసరాలను ఆయన పరిశీలించారు. సీఐ మాట్లాడుతూ ప్రయాణికులు బస్సు ఎక్కే సమయంలో బ్యాగులు, పర్సులు, మొబైల్ ఫోన్లు వంటివి నిర్లక్ష్యంగా ఉంచకుండా జాగ్రత్తగా పట్టుకుని అప్రమత్తంగా ఉండాలన్నారు. తెలియని వ్యక్తులు సహాయం పేరుతో వస్తువులు అప్పగించరాదని, పిల్లలు, మహిళలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. రాత్రి వేళల్లో ఒంటరిగా ప్రయాణించే వారు తప్పనిసరిగా బస్టాండ్ పోలీస్ హెల్ప్‌డెస్క్‌ను సంప్రదించాలని తెలిపారు.

చీఫ్ జస్టిస్‌పై దాడి హేయమైన చర్య

ప్రజాశక్తి- పుంగనూరు: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చీఫ్ జస్టిస్ మీద దాడి అత్యంత హేయమైన చర్య అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, జిల్లా ప్రియాంక సేవాదళ్ అధ్యక్షుడు ఎస్. సర్జాద్ బాష అన్నారు. దాడి ఘటనను సోమవారం ఓ ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. భారత లౌకిక రాజ్యం న్యాయ వ్యవస్థ ప్రజాస్వామ్యం కాపాడే న్యాయమూర్తి మీద దాడి చేయడం సిగ్గుచేటు అని అన్నారు. ఇటువంటి జరగకుండా కఠినచర్యలు తీసుకోవాలని, ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేసిన వ్యక్తుల్ని వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు.

నేడు మహిళా వ్యాపారవేత్తల మేళా

ప్రజాశక్తి- కుప్పం: షీ లీడ్స్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మంగళవారం కుప్పం కార్యాలయ ప్రాంగణంలో మహిళ వ్యాపారవేత్తల మేళా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కడ కార్యాలయం అధికారులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. సున్నా పెట్టుబడితో కొత్త వ్యాపారం ప్రారంభించే అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆధార్ కార్డు, పాన్ కార్డ్, ఆధార్ లింక్ అయినా మొబైల్, అదనపు ఐడి, బ్యాంక్ పాస్ బుక్, దుకాణం, వ్యాపారంకు సంబంధించిన చిరునామా, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు తమ వెంట తీసుకువెళ్లాలని కోరారు.

యానాదులపై దాడి చేసిన వారినిశిక్షించాలి

ప్రజాశక్తి -కుప్పం: కుప్పం మండలం మల్లానూరు పంచాయతీ ఎంకేపురం గ్రామంలో యానాదులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని యానాది సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షుడు తలపల చెంచు మల్లికార్జున రావు డిమాండ్ చేశారు. యానాదులపై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని కుప్పం డిఎస్‌పి పార్థసారథికి వినతిపత్రం అందజేశారు. పోలీసులు స్పందించి దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని ఆయన పేర్కొన్నారు. యానాదులపై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేస్తామని డీఎస్పీ హామీ ఇచ్చినట్టు ఆయన తెలిపారు. మాజీ డీవీఎంసీ సభ్యులు మోవూరు అడివయ్య, జిల్లా అధ్యక్షురాలు ఎలుగోటి రేవతి, ప్రధాన కార్యదర్శి రాములమ్మ, ఉపాధ్యక్షురాలు పనబాకుల కల్పన, స్థానిక గిరిజన నాయకులు నారాయణ, వెంకటరమణ, వెంకటపతి పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT RAYACHOTI
ARC.No.7 OF 2025

Between:
Kapileswar Chits India Pvt., Ltd., Madanapalli Rep., by its Branch Manager ..Disputant
And:
M. Roopsagar & others ..Opponents

SUMMONS / NOTICE TO OPPONENTS NO. 1 to 4, 6 to 9

1. M. Roop Sagar, S/o Mogilaiah, residing at D.No.21-481, T. Chavatapalli, Santhapet, Chittoor Town, Mandal and District
2. P. Mogilaiah, S/o Papaiah, working as Typist, Deputy Executive Engineer, APEWIDC, Madanapalli, residing at D.No. 21-481/1, T.Chavatapalli,Santhapet, Chittoor Town, Mandal and District.
3. S. Sailaja, W/o P. Mogilaiah, residing at D.No. 21-481/1, T.Chavatapalli, Santhapet, Chittoor Town, Mandal and District
4. Kanipakam. Suresh Babu, S/o Krishnaiah, Working as Driver,APSRTC, Palamaner Depot, Palamaner, residing at D.No. 1-37, Puthramaddi Village, Irala Mandal, Chittoor District.
6. S. Pushpa,W/o V.G.Nuthana Prasad, Senior Executive Bharatiaya, Kongareddypalli, Chittoor, residing at D.No. 402,4th Floor, 1st. Flot, Saradha Aveesh Apartment, Mittoor, Chittoor Town, Mandal and District
7. Mogilaiah. Hima Sagar, S/o P. Mogilaiah, residing at D.No. 21-481/1, T.Chavatapalli, Santhapet, Chittoor Town, Mandal and District
8. R. Murali, S/o T. Rajagopal Naidu, working as Branch Manager, Kapileswar Chits India Private Limited, D.No. 9-201, D.I Road, 1st Floor, Chittoor Town, Mandal and District
9. A. Dinesh Kumar, S/o A. Chandra Sekhar, working as Accounts Officer, Kapileswar Chits India Private Limited, D.No. 9-201, D.I Road, 1st. Floor, Chittoor Town, Mandal and District
Sir's/Madam,
Please take notice that the above Dispute/ case is posted to **18-10-2025** for your appearance. You may appear either in person or through an advocate on **18-10-2025 at 10.30 A.M** before the Registrar of chits at Chittoor Without fail and file your objections, failing which the matter will be decided in your absence an ex party.
Hearing Date: 18-10-2025

Sd/- **K.SIVAJI,** B.A.,L.L.B.,
Advocate for Disputant

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT RAYACHOTI
ARC.No.1 OF 2025

Between:
Kapileswar Chits India Pvt., Ltd., Madanapalli Rep., by its Branch Manager ..Disputant
And:
B. Hari & others ..Opponents

SUMMONS / NOTICE TO OPPONENTS NO. 1 to 4

To
1. B. Hari, S/o B. Munaswamy, working as Executive Engineer, Rural, APSPDCL, Chittoor, residing at D.No. 28-1169/2, Kannaiah Naidu Colony, Near Camford School, Ganganapalli, Chittoor Town, Mandal and District
2. P. Bhanu Prakash, S/o P. Muragaiah, Working as Sr. Assistant, APSPDCL, Division Office, Rural, Chittoor, residing at D.No. 33-69, Manikyarayuni Palli H/W Village, Penumur Mandal, Chittoor District.
3. A. Vinod Kumar, S/o A. Ganesh, working as Jr. Assistant, APDPDCL, Division Office, Rural, Chittoor, residing at D.No. 3-5, Cherlopalli Village, Thodathara Post, Thavanampalli Mandal, Chittoor District.
4. K. Ramakrishna, S/o K. Purushotham, Working as Jr. Assistant, APSPDCL, Divisional Office, Rural, Chittoor, residing at D.No. 15-3307, Sankaraiahgunta, Chittoor Rural Mandal, Chittoor District.
Sir,
Please take notice that the above Dispute/ case is posted to **18-10-2025** for your appearance. You may appear either in person or through an advocate on **18-10-2025 at 10.30 A.M** before the Registrar of chits at Chittoor Without fail and your objections, failing which the matter will be decided in your absence an exparty.
Hearing Date: 18-10-2025

Sd/- **K.SIVAJI,** B.A.,L.L.B.,
Advocate for Disputant

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT RAYACHOTI
ARC.No.2 OF 2025

Between:
Kapileswar Chits India Pvt., Ltd., Madanapalli Rep., by its Branch Manager ..Disputant
And:
B. Hari & others ..Opponents

SUMMONS / NOTICE TO OPPONENTS NO. 1 and 5

To
1.B. Hari, S/o B. Munaswamy, working as Executive Engineer, Rural, APSPDCL, Chittoor, residing at D.No. 28-1169/2, Kannaiah Naidu Colony, Near Camford School, Ganganapalli, Chittoor Town, Mandal and District
5. B.Kiran Kumar, S/o B. Rama Rao, working as Junior Engineer, APSPDCL, OSD/ Maddipatlapalli, Irala Mandal,Chittoor District.
Sir,
Please take notice that the above Dispute/ case is posted to **18-10-2025** for your appearance. You may appear either in person or through an advocate on **18-10-2025 at 10.30 A.M** before the Registrar of chits at Chittoor Without fail and your objections, failing which the matter will be decided in your absence an exparty.
Hearing Date: 18-10-2025

Sd/- **K.SIVAJI,** B.A.,L.L.B.,
Advocate for Disputant

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT RAYACHOTI
ARC.No.3 OF 2025

Between:
Kapileswar Chits India Pvt., Ltd., Madanapalli Rep., by its Branch Manager ..Disputant
And:
V. Sai Babu & others ..Opponents

SUMMONS / NOTICE TO OPPONENTS NO. 2 and 3

To
2. K. Kubendran, S/o R. Chokkalingam, working as Head Constable, PC.No.602, Karvetinagaram P.S, residing at Bramin Veedhi, Yadamari Village,Post and Mandal, Chittoor District.
3. P. Srinivasulu, S/o P. Chengaiah, working as Police Constable, PC.No. 2046, Chittoor II-Town P.S, residing at C-Block 8, PGR Line, Mittoor, Chittoor Town, Mandal and District
Sir,
Please take notice that the above Dispute/ case is posted to **18-10-2025** for your appearance. You may appear either in person or through an advocate on **18-10-2025 at 10.30 A.M** before the Registrar of chits at Chittoor Without fail and your objections, failing which the matter will be decided in your absence an exparty.
Hearing Date: 18-10-2025

Sd/- **K.SIVAJI,** B.A.,L.L.B.,
Advocate for Disputant

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION) OF CHITTOOR
O.S.NO. 434 OF 2019

Between
Smt. T. Sathyabhama .... Plaintiff
And
T. Subhashini and others .... Defendants

SUIT SUMMONS TO THE DEFENDANT NO.3

To
J. Vedhamoorthy Reddy,
S/o Late J. Chinnappa Reddy, residing at Door No.8-799, Thotapalyam, Chittoor City & District.
WHEREAS the above named Plaintiff has filed the above suit for partition on the file of the above named court against you and the same is pending before the above named Court for your appearance on 09-10-2025. This is to inform you if you have got any objection you may appear before the above named court at 10-30 A.M., on 09-10-2025 either in person or through an Advocate and file your objections. If you fail do so, the matter will be decided expartee.

Sd/- **M.SURESH SINGH,**
Advocate,Chittoor

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT RAYACHOTI
ARC.No.5 OF 2025

Between:
Kapileswar Chits India Pvt., Ltd., Madanapalli Rep., by its Branch Manager ..Disputant
And:
K. Rukmangadan & others ..Opponents

SUMMONS / NOTICE TO OPPONENTS NO. 1.2.4 and 5

To
1.K. Rukmangadan, S/o Munirathnam, Private Employee, residing at D.No. 2-44, Bommanachenu Village, Madireddypalli Post, Yadamari Mandal, Chittoor District-517422
2. T. Damodaram, S/o T. Krishnaiah, Working as Driver in APSRTC, Tirumala Depot, residing at Pillarikuppam Village, Gudipala Post and Mandal, Chittoor District -$17132
4. K. Munirathnam, S/o K. Kuppaswamy, residing at D.No. 2-44, Bommanachenu Village, Madireddypalli Post, Yadamari Mandal, Chittoor District-517422
5. P.Yogiswari, W/o P. Chenchu Reddy, residing at D.No. 32-728, New C.K. Colony, Murakambattu, Chittoor-517127.
Sir's/Madam,
Please take notice that the above Dispute/ case is posted to **18-10-2025** for your appearance. You may appear either in person or through an advocate on **18-10-2025 at 10.30 AM** before the Registrar of chits at Chittoor Without fail and file your objections, failing which the matter will be decided in your absence an exparty.
Hearing Date: 18-10-2025

Sd/- **K.SIVAJI,** B.A.,L.L.B.,
Advocate for Disputant

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT RAYACHOTI
ARC.No.6 OF 2025

Between:
Kapileswar Chits India Pvt., Ltd., Madanapalli Rep., by its Branch Manager ..Disputant
And:
N.D. Arunkumar & others ..Opponents

SUMMONS / NOTICE TO OPPONENTS NO. 3 to 6

To
3. V. Harikrishna Prasad, S/o V. Jagannadha Naidu, working as Mechanic, APSRTC, residing at D.No.16-7, Kothuru Village, Thanepalli Post, Puthalapattu Mandal, Chittoor District.
4. N. Suresh, S/o N. Doraswamy, residing at D.No. 22-1345/G, Vengal Rao Colony, Kongareddi palli,Chittoor Town, Mandal and District
5. R. Murali, S/o T. Rajagopal Naidu, Working as Branch Manager, Kapileswar Chits India Private Limited, D.No. 9-201, D.I Road, 1st. Floor, Chittoor Town, Mandal and District
6. A. Dinesh Kumar, S/o A. Chandra Sekhar, Working as Accounts Officer, Kapileswar Chits India Private Limited, D.No. 9-201, D.I Road, 1st. Floor, Chittoor Town, Mandal and District.
Sir's,
Please take notice that the above Dispute/ case is posted to **18-10-2025** for your appearance. You may appear either in person or through an advocate on **18-10-2025 at 10.30 A.M** before the Registrar of chits at Chittoor Without fail andfile your objections, failing which the matter will be decided in your absence an exparty.
Hearing Date: 18-10-2025

Sd/- **K.SIVAJI,** B.A.,L.L.B.,
Advocate for Disputant

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR AT RAYACHOTI
ARC.No.4 OF 2025

Between:
Kapileswar Chits India Pvt., Ltd., Madanapalli Rep., by its Branch Manager ..Disputant
And:
And:
M.R. Ganesh Kumar & others ... Opponents

SUMMONS / NOTICE TO OPPONENTS NO. 1 to 4

To
1. M.R. Ganesh Kumar, S/o M. Rajagopal Pillai, Working as Head Constable AR- 3098, OLD DPO, Chittoor, residing at D.No. 27-518/2, Telephone Colony. Ramnagar Colony, Chittoor Town, Mandal and District
2. Y. Jawahar Raju, S/o Y. Radhakrishnam Raju, Working as Assistant Reserve Sub-Inspector No. 2496, OLD DPO, Chittoor,
3. D. Sreenivasulu, S/o D. Venkataramana, working as Head Constable, AR-1348, OLD DPO, Chittoor,
4. S.P. Chand Basha, S/o S.P. Khasim Peer, Working as Head Constable, AR. 365, OLD DPO, Chittoor, residing at G Block-08, Police Quarters, Mittoor, Chittoor Town, Mandal and District.
Sir,
Please take notice that the above Dispute/ case is posted to **18-10-2025** for your appearance. You may appear either in person or through an advocate on **18-10-2025 at 10.30 A.M** before the Registrar of chits at Chittoor Without fail and your objections, failing which the matter will be decided in your absence an exparty.
Hearing Date: 18-10-2025

Sd/- **K.SIVAJI,** B.A.,L.L.B.,
Advocate for Disputant